## అహోబిలంలో రంగారావు గోష్టి సభ్యుల ఆధ్వర్యంలో విశేష అన్నదానం



**ఆళ్లగడ్డనవంబర్ 20 ప్రజా రిపబ్లిక్ న్యూస్:** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో బుధవారం రంగారావు గోష్టి సభ్యుల ఆధ్వర్యంలో రంగారావు అనే ఒక భాగవతుని జన్మదినాన్ని పురస్కరించుకొని, కార్తీక మాసం లోభక్తులకు విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులు రంగారావు తమ్ముడు అయిన శ్రీ పెనుమర్తి ప్రసాద్ రావు గారి ధర్మపత్ని వాణి, ఆళ్లగడ్డ విద్యుత్ ఏడి రవికాంత్ చౌదరి ధర్మపత్ని శ్రీమతి హిమబిందు, తదితరులు భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగాదేవస్థానం ప్రధానార్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి మాట్లాడుతూ బ్రహ్మాండ పురాణంలో తెలిపిన విధంగా గయా ప్రయాగ, కాశీ క్షేత్రాలలో లక్ష మందికి చేసే అన్నదాన ఫలం అహోబిలం క్షేత్రంలో ఒక్కరికి చేసినా ఎంతో ఫలితాన్ని ఇస్తుందని వివరించారు. అహోబిలం దేవస్థానంకు స్వర్గీయ రంగారావు విశిష్ట సేవలు అందించారని ఆయన జయంతి సందర్భంగా గోష్టి సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడాన్ని ప్రధానార్చకులు వేణుగోపాలస్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ట్రాన్స్కో ఏ.డి.ఈ రవికాంత్ చౌదరి, ఆయన సతీమణి హిమబిందు, ఉప్పల ప్రసాద్ , వీర చంద్ర, శేషు నాయక్ రామకృష్ణ మురళి రంగారావు గోష్టి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు - మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి

### వారోత్సవాల ముగింపులో విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**బండి ఆత్మకూరు,నవంబర్ 20,( రిపబ్లిక్ న్యూస్):-** గ్రంథాలయాలు విజ్ఞానం భాండాగారాలని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక శాఖ గ్రంథాలయ కార్యాలయంలో వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి మధు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సంధ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ ఎందరో నిరుద్యోగులు తమకు అవసరమైన మెటీరియల్స్ తీసుకొని ఉద్యోగాలు పొందారన్నారు. అలాగే విద్యార్థులు అప్పుడప్పుడు గ్రంథాలయాలకు వెళ్లి తమకు అవసరమైన మెటీరియల్స్ తీసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి స్థానిక కస్తూరిబా,మోడల్ స్కూల్లలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి గౌరీ,ద్వితీయ బహుమతి రేవతి, తృతీయ బహుమతి సుప్రియ, అలాగే చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ బహుమతి దీపిక, ద్వితీయ బహుమతి ప్రియాంక తృతీయ బహుమతి నాగ రుచితలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సుమలత ,తిరుపాల్, రమణ,పాఠకులు శకుంతలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డులకు శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శిక్షణ



**ఆళ్లగడ్డనవంబర్ 20 ప్రజా రిపబ్లిక్ న్యూస్:** ఆళ్లగడ్డ ఎద్దుల పాపమ్మ జూనియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో బుధవారం పోలీస్ పేరేడ్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. సంస్థాగత శిక్షణలో భాగంగా నంద్యాల జిల్లా హోంగార్డ్స్ ఇన్చార్జి, ఆర్.ఐ నాగభూషణం ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సర్కిల్ పరిధిలోని హోంగార్డులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా హోంగార్డు ఇంచార్జ్ నాగభూషణం మాట్లాడుతూ క్రమశిక్షణలో భాగంగా ఆళ్లగడ్డ పోలీస్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న హోంగార్డులకు పెరేడ్ నిర్వహించడం జరిగిందన్నారు. హోంగార్డులకుశారీరక దారుఢ్యం పెంపొందించేందుకు తరచుగా పెరేడ్ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలను నివారించేందుకు హోంగార్డులకు అవగాహన, ప్రత్యేక శిక్షణను ఇందులో భాగంగా ఇవ్వడం జరుగుతుందని ఆర్ ఐ నాగభూషణం వివరించారు. క్రమశిక్షణతో విధి నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించాలని వారు హోంగార్డులకు సూచించారు ఈ శిక్షణలోఆళ్లగడ్డ తాలూకా లోని హోంగార్డులు ఉన్నారు

## హైందవ శంఖారావం సభను జయప్రదం చేద్దాం

**మహానంది,నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్)**హిందూ ధర్మ రక్షణకు అందరం కలిసికట్టుగా పోరాడుదామని ఆర్ఎస్ఎస్ ప్రచారక్ రాము,విశ్వహిందూ పరిషత్ ప్రచారక్ కమ్మయ్య పేర్కొన్నారు. బుధవారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని శ్రీ అంకాల పరమేశ్వరి ఆలయంలో హైందవ శంఖారావంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మన దేవాలయాల మనమే రక్షించుకుందామని అన్నారు. హిందూ దేవాలయాలలో అన్యమతస్తులు కాకుండా,హిందువులను మాత్రమే నియమించాలని అన్నారు. హిందూ దేవాలయాల రక్షణ,సమాజ సంరక్షణ కోసం విజయవాడలో 2025 జనవరి 5వ తేదీన నిర్వహించే హైందవ శంఖారావం సభకు లక్షలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది ఖండ కార్యవాహ చిన్న కాశయ్య,ప్రజలు పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కృషితో భీమా పరిహారం మంజూరు

**ఆళ్లగడ్డ: నవంబర్ 20ప్రజా రిపబ్లిక్:**

ఆళ్లగడ్డ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన చెందిన లక్ష్మీదేవి అనే మహిళకు బుధవారం ఆళ్లగడ్డ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ అధికారులు పీఎం జేజే బి వై పథకం కింద రూ .2 లక్షల రూపాయలు బీమా పరిహారాన్ని అందజేశారు. చింతకుంట గ్రామానికి చెందిన మద్దిలేటి రెడ్డి అనే వ్యక్తి గత రెండు నెలల క్రితం గుండె పోటుతో మరణించారు. చింతకుంట గ్రామంలో అర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు బ్యాంకింగ్ పథకాలపై, సామాజిక భద్రతా పథకాలపై, డిజిటల్ బ్యాంకింగ్ పై ఏర్పాటుచేసిన అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రైవేటు ఆర్థిక సంస్థల మోసాలపై, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలపై,అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, రిజర్వ్ బ్యాంక్ అంబుడ్స్మన్ పై అవగహాన కల్పించారు. అంతే కాకుండా పి యం జే జే వైమరియుపిమ్ జే జే బి వై భీమా లు ఉంటాయని తెలియజేయగా లబ్ధిదారురాలు లక్ష్మీదేవి తన భర్త అకౌంట్ వివరాలను వారికి తెలిపగా అధికారులు బ్యాంకు స్టేట్మెంట్ పరిశీలించి మద్దిలేటి రెడ్డి %ాివీజీజీదీ% సంవత్సరానికి 436/- రూపాయల ప్రీమియం చెల్లించినట్లు గుర్తించారు. వెంటనే వారు బ్యాంక్ అధికారుల సహాయంతో



మృతుని భార్య లక్ష్మీదేవికి 2,00,000 ఇన్సూరెన్స్ సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకున్నారు. దీనితో లక్ష్మీదేవి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి .ఈ బీమా పరిహారం సొమ్ముతో చిన్న కీరానా దుకాణం పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటానని తెలిపారు. ఆళ్లగడ్డ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సిబ్బందికి ఆళ్లగడ్డ %ాదీ×% బ్యాంక్ మేనేజర్ ఎస్.ఎస్.టీ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ అనిల్ కుమార్, మనోహర్ లకు లక్ష్మీదేవి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**మహానంది, నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్)**విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మహానంది ఎంపీడీవో మహబూబ్ దౌల పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో తిమ్మాపురం గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయాలలో మంచి పుస్తకాలు, కాంపిటీటివ్ పుస్తకాలు, అందుబాటులో ఉండాయన్నారు. గ్రంథాలయాశాఖధికారి ఎం.రవిరాజు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు తిమ్మాపురం గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయన్నారు. వారోత్సవాలలో భాగంగా వివిధ పోటీల్లో



గెలుపొందిన విద్యార్థులకు ఎంపీడీవో మహబూబ్ దౌల,ఈవోఆర్డి నాగేంద్ర బహుమతులు ప్రధానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎన్.ఎస్.సుబ్బరాయుడు, లైబ్రరీయన్ తిమ్మప్ప,దూదేకుల చంద్రమౌళి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల ఘాట్ లో రోడ్డు ప్రమాదం.. భారీగా ట్రాఫిక్ జామ్



**మహానంది, నవంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్)**నంద్యాల- గిద్దలూరు ప్రధాన రహదారిలోని నల్లమల అటవీ ప్రాంతం ఘాట్ రోడ్డులో బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. నంద్యాల నుంచి గిద్దలూరు వైపు వెళ్తున్న కారు, కాకినాడ నుంచి నంద్యాల వైపు వస్తున్న లారీ రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో లారీ డ్రైవరుతో పాటు కారులో ఉన్న మహిళలకు గాయాలయ్యాయి. లారీ కారును ఢీకొని కారు పూర్తిగా డ్యామేజ్ అవడంతో నంద్యాలకు చెందిన పఠాన్ అస్లాం ఖాన్ ఫిర్యాదు మేరకు కోనసీమ జిల్లా రాయవరం మండలం చెల్లూరి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కోట సూరిబాబుపై కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు వివరించారు.



## రూ.కోట్లలో.. కిక్

**మార్కెట్లో రూ.99 మద్యం**

**నెల వ్యవధిలో రికార్డు స్థాయిలో అమ్మకాలు**

**గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రూ.260 కోట్లకు తాగేశారు**

**బాపట్ల జిల్లాలో రూ.86 కోట్ల మద్యం విక్రయం**

**జగన్ హయాంలో కన్నా ఒక్క నెలలో రూ.20 కోట్ల అదనపు సేల్**

**గుంటూరు,** : కోరుకున్న బ్రాండ్లు.. కావాల్సిన మద్యం.. గతంలోలా చెల్లింపులకు పరిమితులు లేకపోవడం.. కొన్ని బార్లలోనూ ఎమ్మార్పీకే మద్యం అమ్మకాలు.. నేపథ్యంలో అటు మందుబాబులు, ఇటు ఎక్సైజ్ శాఖ ఖుషీ చేసుకుంటోంది. మందుబాబులు తెగ తాగేస్తోండగా.. ఎక్సైజ్ శాఖకు రూ.కోట్లు కిక్కు వస్తోంది. బ్రాందీ షాపుల విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మందుబాబులు పండుగ చేసుకుంటున్నారు. జగన్ హయాంలో గత ఐదేళ్ళగా జేబులో దండిగా డబ్బులున్నా కూడా కోరుకున్న మద్యాన్ని కొనుక్కొని తాగలేని పరిస్థితి ఉండేది. పేరొందిన డిస్టలరీల కంపెనీలు ఉత్పత్తి చేసే మద్యంకు బదులు జే బ్రాండ్ పేరుతో నాశిరకం మద్యాన్ని ప్రభుత్వ దుకాణాల్లో అమ్మించారు. గత్యంతరం లేక పలువురు నాశిరకం మద్యాన్ని కొనుగోలు చేసి తాగి ఆరోగ్యాన్ని గుల్ల చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోరుకున్న మద్యం అందుబాటులోకి తెస్తామని, చౌక మద్యాన్ని నాణ్యంగా అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రకారమే అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అప్పటి వరకు కొనసాగుతున్న మద్యం పాలసీని మార్చేశారు. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రైవేటు దుకాణాలు ఏర్పాటు చేశారు. గతంలో ఉండే కేవలం నగదు లావాదేవీలు తొలగించి డిజిటల్ పేమెంట్స్ను కూడా అమల్లోకి తెచ్చారు. గత నెల దసరా పండుగ రోజు నుంచి కొత్త మద్యం షాపులు వెలిశాయి. అప్పటి వరకు కేవలం జేబులో నగదు ఉంటే మాత్రమే మద్యం కొనుక్కునే అవకాశం ఉండేది. డిజిటల్ లావాదేవీలు అమల్లోకి రావడంతో క్రెడిట్కార్డులు ఉన్నవారు సైతం ఎంచక్కా వైన్ షాపులకు వెళ్ళి మద్యం కొనుగోలు చేస్తున్నారు. దసరా పండుగ ముందు వరకు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో దొరికే మద్యం బ్రాండ్ల పేర్లు కూడా వింతగా ఉండేవి. బూమ్..బూమ్, బ్రిటీష్ ఎంపైర్ వంటి బీర్లు, ఆంధ్రగోల్డ్ విస్కీ, హైదరాబాద్ బ్లూ విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీలు వంటివి మాత్రమే అందుబాటులో ఉండేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏర్పాటు చేసిన కొత్త మద్యం షాపుల్లో ఏ బ్రాండ్ మద్యమైనా అందుబాటులోకి వచ్చింది. కింగ్ ఫిషర్, బడ్వైజర్, నాకౌట్ వంటి ప్రముఖ బ్రాండెడ్ బీర్లు దొరుకుతున్నాయి. దీంతో ఈ నెల రోజుల్లో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. గత నెల 16 నుంచి ఈ నెల 15వ తేదీ వరకు అంటే 30 రోజుల్లో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రూ.259 కోట్ల 19లక్షల అమ్మకాలు జరిగాయి. ఇందులో రూ.208 కోట్ల విలువ చేసే మద్యం కేవలం కొత్తగా ఏర్పాటు చేసిన వైన్ షాపుల ద్వారానే జరిగింది. మిగతా అమ్మకాలు బార్లు, క్లబ్లలో జరిగాయి. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం పాలసీలో భాగంగా గుంటూరు జిల్లాలో 127, పల్నాడు జిల్లాలో 129, బాపట్ల జిల్లాలో 117 కొత్తగా వెలిశాయి. అయితే బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కంటే గుంటూరు జిల్లాలోనే మద్యం దుకాణాల ద్వారా ఎక్కువ అమ్మకాలు జరిగాయి. పల్నాడు జిల్లాలో రూ.93 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.86 కోట్ల మద్యం అమ్మకం జరిగింది. ఇక గుంటూరు జిల్లాలో రూ.115 కోట్లకుపైగా విలువ చేసే మద్యం విక్రయించారు. ఇందులో ఒక గుంటూరు నగరంలోనే రూ.50 కోట్ల మద్యాన్ని కేవలం దుకాణాల ద్వారానే కొనుగోలు చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మద్యం దుకాణాల్లోనే రూ.34 కోట్లకు పైగా అమ్మకాలు జరిగాయి. తూర్పు నియోజకవర్గ పరి?ధిలో రూ.16 కోట్ల అమ్మకాలు జరిగాయి. చిలకలూరిపేట ప్రాంతంలో అత్యధికంగా రూ.13 కోట్లకుపైగా అమ్మకాలు జరిగాయి. అక్టోబరు 16కు ముందు జగన్ హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉండేవి. అప్పటి అమ్మకాలతో బేరీజు వేసుకుంటే ప్రస్తుతం ఇంచుమించు నెలకు రూ.20 కోట్ల అమ్మకాలు పెరిగాయి.

**సరఫరాకు మించి రూ.99 మద్యానికి డిమాండ్**

కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా డిస్టలరీ కంపెనీలకు ఇచ్చిన ఆదేశాల మేరకు నాణ్యతతో కూడుకున్న చౌక మద్యం రూ.99కే అందుబాటులోకి తెచ్చింది. కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల్లో తొలుత ఈ మద్యం అందుబాటులో లేదు. అయితే కొద్ది రోజులు ఆలస్యంగానైనా సరే మార్కెట్లోకి రూ.99 మద్యం వచ్చింది. ఈ నేపథ్యంలో వీఎస్వోపీ వారి బ్రాందీ(ట్రోపికాన)కు డిమాండ్ విపరీతంగా ఉంది. ఇది డిమాండ్కు తగ్గట్లుగా ప్రస్తుతానికి సరఫరా లేదు. దీంతో డిపోల నుంచి షాపుల నిర్వాహకులు కోరినంత ఇవ్వలేకపోతున్నారు. త్వరలో ఈ బ్రాండ్లను కూడా భారీగా డంప్ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది.




## ఆకతాయికి 7 రోజులు జైలు శిక్ష



**బండి ఆత్మకూరు,నవంబర్ 20 ,(రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి పెద్దిరాజు అనే యువకుడు గ్రామంలో ఆకతాయి పనులు చేసుకుంటూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఎస్ ఐ జగన్మోహన్ తెలిపారు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకొని జడ్జి ముందు హాజరు పరచగా అతనికి ఏడు రోజులు జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ జడ్జి బుధవారం తీర్పును వెలువరించినట్లు ఆయన చెప్పారు. గ్రామాల్లో ఎవరైనా ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించిన,ఇతరులను కించపరిచే విధంగా మాట్లాడిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ హెచ్చరించారు.

## పంటల బీమా పథకం సద్వినియోగం చేసుకోండి

### - మండల వ్యవసాయ అధికారిని స్వాతి



**బండి ఆత్మకూరు,నవంబర్ 20,( రిపబ్లిక్ న్యూస్):-** రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని స్వాతి సూచించారు. బుధవారం మండలంలోని బండి ఆత్మకూరు ఎర్రగుంట్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె రైతులకు సాగుకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రబిలో రైతులు సాగు చేసే పంటలకు పంటల భీమా పథకంలో ప్రీమియం తీసుకోవాలని తెలిపారు. తుఫాన్లు,అకాల వర్షాలు, కరువు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటల దిగుబడి పూర్తిగా తగ్గి రైతులు నష్టపోయే పరిస్థితి కలుగుతుండటం వల్ల రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పంటల బీమా పథకానికి సంబంధించి ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి ప్రీమియం చెల్లింపులు చేసుకోవాలన్నారు. అలాగే పంటల సాగుపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. ఆమెతోపాటు పశువైద్యాధికారి డాక్టర్ అనూష పసు పోషణ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిట్టకందాల డీలర్ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించి, 10 వేలు ఆర్థిక సహకారం అందించిన అసోసియేషన్ మండల అధ్యక్షుడు భూషణం, సంఘం నాయకులు

**పాములపాడు నవంబర్-20 (రిపబ్లిక్ న్యూస్):-**పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలోని 23వ షాప్ డీలర్ మద్దూరు.వెంకటేశ్వర్లు అనారోగ్యంతో చనిపోవడంతో ఆయన భార్య ను, కుటుంబ సభ్యులను మండలంలోని రేషన్ డీలర్ల అసోసియేషన్ మండల అధ్యక్షులు భూషణం, ఉపాధ్యక్షులు నాగేశ్వర్రెడ్డి, సభ్యులు బుడ్డన్న, సునీల్, శేఖర్, కే.నరసింహులు, వీఆర్వో ముర్తుజావలి, తదితరులు కలిసి పరామర్శించి, పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక సహకారం ఏమైనా ఉంటే అది త్వరగా రావడానికి మేమందరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com